www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
23 సెప్టెంబర్ 2023

# విశాల భారతి
GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు , మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.



సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com




జర్నలిస్టుల ఆపద్బాంధవుడు

## సీఎం కేసీఆర్

- జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లప్పడూ సంపూర్ణ సహకారం అందిస్తాం
- నియోజకవర్గ పరిధిలోని వంద మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ

6



పార్లమెంట్ సమావేశంలో

# ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

- జాతీయ రహదారి పై బైఠాయించిన ఎమ్మార్పీఎస్ నాయకులు
- మాదిగలకు ద్రోహం చేస్తే బిజెపికి పుట్టగతులు ఉండవు
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ మాదిగ

**మేడ్చల్,విశాలభారతి:** ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ జాతీయ రహదారి పై బైఠాయించిన ఎమ్మార్పీఎస్ నాయకులు సుమారు అరగంట పాటు జరిగిన ఈ కార్యక్రమం వల్ల జాతీయ రహదారి ఇరువైపులా పది కిలోమీటర్ల మేరకు వాహనాలు నిలిచిపోయాయి. అనంతరం పోలీసులు ఎమ్మార్పీఎస్ నాయకులు తో మాట్లాడి ఆందోళన విరమింపజేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ ఎమ్మార్పీఎస్ జాతీయ కళా మండలి అధ్యక్షులు ఎన్ వై అశోక్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న మహిళా బిల్లుకు మోక్షం కలిగించినట్లుగానే ఎస్సీ వర్గీకరణ బిల్లు కూడా మోక్షం కలిగించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి మాదిగల మీద తీవ్రమైన సామాజిక ..మిగతా |2| లో



## మహిళా బిల్లులో బడుగుల కోటా తేల్చాలి

**బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నీరడీ భూపేష్ సాగర్.**

మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును ఉభయ సభలు ఆమోదించడం హర్షనీయమని అయితే అందులో బీసీ కోటాను తేల్చాలని బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నీరడీ భూపేష్ సాగర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. 75 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశంలో బీసీలకు అడుగడుగునా అన్యాయమే జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాల్లో వెనుకబడిపోయామని, ఇప్పుడేమో మహిళా బిల్లులో బీసీ వాటా తేల్చకుంటే ఆ బిల్లు ఎవరికోసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా బీసీ జనగణన చేపట్టి రిజర్వేషన్లు ప్రకటించాలని కోరారు.



అంగన్ వాడిల న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలి

- పరిష్కరించకపోతే సమ్మె ఉధృతం చేస్తాం
- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్
- అంగన్వాడీల నిరసనలకు సంఘీభావం

7



ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ను

## ముట్టడించిన అంగన్వాడీలు

**షాద్ నగర్ ,విశాలభారతి:** అంగన్వాడీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ, అంగన్వాడి జేఏసి పిలుపు మేరకు సిఐటియు,ఏఐటియూసీ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలు శుక్రవారం షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ క్యాంపు కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మెచేస్తున్నా ప్రభుత్వం స్పందించట్లేదని అంగన్వాడి నాయకులు వాపోయారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తాము ఉద్యోగాలు పణంగా పెట్టి, రోడ్ల పైకి వచ్చి ..మిగతా |2| లో



## ఎమ్మెల్సీ కవితను కలిసిన కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ్ రెడ్డి

**పటాన్ చెరువిశాలభారతి:** చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి ..మిగతా |2| లో



సాధారణ ఎన్నికలకు

## అధికారులు సిద్దంగా ఉండాలి

సాధారణ ఎన్నికలకు అధికారులు సిద్ధంగా ఉండాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు.

2



## ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ను ముట్టడించిన అంగన్వాడీలు

**షాద్ నగర్ ,విశాలభారతి:** అంగన్వాడీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ, అంగన్వాడి జేఏసి పిలుపు మేరకు సిఐటియు,ఏఐటియూసీ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలు శుక్రవారం షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ క్యాంపు కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మెచేస్తున్నా ప్రభుత్వం స్పందించట్లేదని అంగన్వాడి నాయకులు వాపోయారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తాము ఉద్యోగాలు పణంగా పెట్టి, రోడ్ల పైకి వచ్చి బతుకమ్మ ఆడి ఉద్యమంలో పాల్గొన్నామని వారు గుర్తుచేశారు. తెలంగాణ వచ్చిన తర్వాత కాంట్రాక్టు అనే పదమే ఉండదని చెప్పిన కేసీఆర్, అంగన్వాడి ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను ఎందుకు నెరవేర్చట్లేదని వారు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కార్యకర్తలను రెగ్యులరైజ్ చేసే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు,ఏఐటియూసీ నాయకులు, అంగన్వాడీ ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు అంగన్వాడి టీచర్ల ధర్నా**

షాద్ నగర్ అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు మరియు ఏఐటియూసీ, ఆధ్వర్యంలో షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమానికి, నిర్వహించారు అంగన్వాడి టీచర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడించిన అంగన్వాడి టీచర్లు, ఆయాలు, సిఐటియు, నాయకులు పాల్గొన్నారు.





## పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

- **జాతీయ రహదారి పై బైఠాయించిన ఎమ్మార్పీఎస్ నాయకులు**
- **మాదిగలకు ద్రోహం చేస్తే బిజెపికి పుట్టగతులు ఉండవు**
- **ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ మాదిగ**

**మేడ్చల్,విశాలభారతి:** ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ జాతీయ రహదారి పై బైఠాయించిన ఎమ్మార్పీఎస్ నాయకులు సుమారు అరగంట పాటు జరిగిన ఈ కార్యక్రమం వల్ల జాతీయ రహదారి ఇరువైపులా పది కిలోమీటర్ల మేరకు వాహనాలు నిలిచిపోయాయి. అనంతరం పోలీసులు ఎమ్మార్పీఎస్ నాయకులు తో మాట్లాడి ఆందోళన విరమింపజేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ ఎమ్మార్పీఎస్ జాతీయ కళా మండలి అధ్యక్షులు ఎన్ వై అశోక్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న మహిళా బిల్లుకు మోక్షం కలిగించినట్లుగానే ఎస్సీ వర్గీకరణ బిల్లు కూడా మోక్షం కలిగించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి మాదిగల మీద తీవ్రమైన సామాజిక వివక్షత ఉందని అందుకే ఏనాడూ హామీ ఇవ్వని ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటు ద్వారా తెచ్చిన కేంద్రం 30 ఏళ్లుగా హామీ ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ బిల్లు మాత్రం తీసుకురాక పోవడం ఈ వివక్షతకు నిదర్శనమని అన్నారు. ఐదు రోజుల పాటు జరిపిన ఈ ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో వర్గీకరణ బిల్లు తీసుకురాకపోవడం వల్ల మాదిగ ప్రజలు తీవ్రంగా కడత చెందారని వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ కార్యకర్తగా పోరాడుతా అని చెప్పిన కిషన్ రెడ్డి ఏ ముఖం పెట్టుకొని మాదిగల వద్దకు వస్తాడని ప్రశ్నించారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా పార్లమెంట్లో బిల్లు తీసుకురాకపోతే మాదిగలు రాజకీయ నిర్ణయం తీసుకొని బిజెపిని రాజకీయ భూస్థాపితం చేస్తారని హెచ్చరించారు. తెలంగాణ ఒక ఎమ్మెల్యే ఎంపీ స్థానం కూడా మాదిగల మద్దతు లేకుండా బిజెపి గెలుచుకోలేదని అన్నారు. సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలను ముందస్తు అరెస్టులు చేస్తున్న ప్రభుత్వాలు ఆ ప్రజాస్వామిక విధానాలను మానుకొని తక్షణమే ఎమ్మార్పీఎస్ కార్యకర్తలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యపాగ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శివకుమార్, ఎమ్మార్పీఎస్ మేడ్చల్ మండల అధ్యక్షుడు పరుశురాం, మహేందర్, గద్దల రవి, బండారి సాయి, బంగారి గళ్ల నవీన్, నర్సింగరావు, తుడుం రమేష్, సునీల్ బిర్రు, సునీల్ సూరారం, మహేష్, ముత్యాలు, బాలు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.







## ఎమ్మెల్సీ కవితను కలిసిన కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ్ రెడ్డి

**పటాన్ చెరువిశాలభారతి:** చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి, రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీ కవిత నివాసంలో ఆమెను కలిసి వారు శుభాకాంక్షలు తెలిపారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు పట్టుదలతో ఎంతో మంది మద్దతు కూడగట్టి పోరాటం చేశారని, ఎమ్మెల్సీ కవిత పోరాట కృషితో కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, ముఖ్యంగా చట్టసభల్లో రిజర్వేషన్లు ఉండాలని కోరుకుంటూ ఎమ్మెల్సీ కవితకు మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రీతి, తదితరులు పాల్గొన్నారు.





## సాధారణ ఎన్నికలకు అధికారులు సిద్దంగా ఉండాలి

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్

**శామీర్ పేట్, విశాలభారతి:** సాధారణ ఎన్నికలకు అధికారులు సిద్ధంగా ఉండాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని కీసర మండలం బోగారం హోలీమేరీ ఇంజినీరింగ్ కాలేజీలో జిల్లాకు చెందిన ఎన్నికల రిటర్నింగ్ అధికారులు (ఈఆర్వోలు), రిటర్నింగ్ అధికారులు (ఆర్వోలు), 16 మంది జిల్లా నోడల్ ఆఫీసర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎన్నికలకు సంబంధించి అధికారులందరూ సిద్ధంగా ఉండాలని, ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రస్తుతం అధికారులు ఎన్నికలకు సంబంధించి ఎంత సంసిద్ధంగా ఉన్నారనే వివరాలను తెలుసుకొన్నారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్‌కు సంబంధించి ఆదేశాలను జిల్లా వ్యాప్తంగా అమలు చేయాలని వివరించారు. జిల్లాలోని ఎన్నికల కేంద్రాల్లో ఏర్పాట్లు తదితర అంశాలపై కలెక్టర్ అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. జిల్లాలో ఎన్నికల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ఇప్పటి నుంచే అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించి జరిగే తదుపరి సమీక్ష సమావేశాన్ని త్వరలో నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశానికి అధికారులందరూ సమగ్ర సమాచారం, పూర్తి వివరాలతో హాజరు కావాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, ఎస్డీసీఎల్ఏ సైదులు, కీసర, మల్కాజిగిరి ఆర్డీవోలు శ్యామ్‌ప్రకాశ్, రాజేశ్‌కుమార్, రిటర్నింగ్ ఆఫీసర్ రవికిరణ్, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మకం నవణిత

**బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం**



**మేడ్చల్,విశాలభారతి:** గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలో బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు బట్టి కాడి నవనీత ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచుకొని మహిళలందరూ ఆనందంతో సంబరాలు చేసుకున్నారు. కౌన్సిలర్లు అమరం సరస్వతి హంసరాని మాట్లాడుతూ 27 సంవత్సరాల నుంచి మహిళలంతా ఆత్రుతగా ఎదురుచూస్తున్న మహిళా బిల్లు కొత్త పార్లమెంట్ భవనంలో మొట్టమొదటి బిల్లు 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు కావడం మహిళలందరికీ గర్వకారణం బీజేపీ పార్టీలోనే మహిళలకు సముచిత స్థానం గౌరవం కల్పిస్తారు ఒక గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేసిన ఘనత బిజెపి పార్టీ ది ఒక రక్షణ మంత్రిని ఒక ఆర్థిక మంత్రిని గవర్నర్లను మహిళలను చేసిన ఘనత కూడా బిజెపి ప్రభుత్వానిది అని అన్నారు. ఈ మహిళ బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటించడం హర్షించదగ్గ విషయం బిజెపి ఏది చేసినా ప్రజలకు మహిళలకు అన్ని వర్గాల వారికి అనుకూలంగా చేస్తుంది కాబట్టి ఈ మహిళా బిల్లు కూడా ఆమోదం పొందింది గొప్పలు చెప్పుకోవడానికి కవిత నేను కొట్లాడడం వల్లనే మహిళా బిల్లు ప్రవేశం పెట్టడం జరిగింది అని చెప్పడం విడ్డూరంగా ఉంది తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పుడు కవిత పార్లమెంటులో లేదు మహిళా బిల్లు ఆమోదం పొందినప్పుడు కవిత పార్లమెంటులో లేదు లిక్కర్ స్కామ్ ను పక్కదారి పట్టించడానికి మాత్రమే ధర్నా చేసిన కవిత నా వల్లనే వచ్చింది అని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది సమర్ధత ఉన్న మహిళలందరూ రిజర్వేషన్ వల్ల చట్టసభలలో ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా మహిళలు అధిక సంఖ్యలో కొలువుదీరి ఉంటారు ఇంటిని ఎలాగైతే సమర్థవంతంగా మహిళలు చక్కదిద్దుతారోఒక దేశం అభివృద్ధిలో కూడా వారి వంతు పాత్ర తప్పకుండా పోషించి భారతదేశాన్ని విశ్వ గురు స్థానంలో నిలబెడతారు గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ మహిళలందరి తరపున నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందిని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ అమర మోహన్ రెడ్డి మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ రవీందర్ గౌడ్, అశోక్, వెంకట్, మహిళా మోర్చా నాయకురాళ్లు త్రివేణి, సురేఖ, కవిత, సుహాసిని, రోజా, శోభా, రాణి, బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు కార్యకర్తలు బిజెపి నాయకులు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు



# టిపీసీసీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు వెంకట్ రాజ్ ఆధ్వర్యంలో అన్నదానం

**మేడ్చల్,విశాలభారతి:** టిపీసీసీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ కంభం వెంకట్ రాజ్ ఆధ్వర్యంలో మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామ ముదిరాజ్ సంఘం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కంభం వెంకట్ రాజ్ కుమారుడు అంజన్ రాజ్ వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్నేశ్వరుడి కృపా కటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం యూత్ అధ్యక్షుడు నాగరాజు,ఉపాధ్యక్షులు జీ.పరమేష్,నీరుడి శ్రీరామ్, సర్పంచ్ బాబు యాదవ్,ఎంపీటీసీ రఘు,కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు ఆర్.మల్లారెడ్డి,నక్క మల్లికార్జున్,ఎన్.సౌమిత్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు మల్లెల కృష్ణ,తుపాకుల కృష్ణ,కోలా వెంకటేష్,ప్రభాకర్, సోమేశ్,దేవేందర్ ముదిరాజ్ పాల్గొన్నారు.





# మేడ్చల్ మున్సిపల్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలి

**గణేష్ మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ కౌడే మహేష్**



**మేడ్చల్ విశాలభారతి:**మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని 23వ లో శివాలయంలో ప్రతిష్ఠించిన గణనాధుని వద్ద సామ్రాయ్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేడ్చల్ పట్టణ పురోహితులు భరతయ్య పంతులు తో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ కౌడే మహేష్, నేచర్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దుబ్బ రామ స్వామి ఈ సందర్భంగా కౌన్సిలర్ కౌడే మహేష్ మాట్లాడుతూ వార్డులో ప్రతిష్ఠించిన వినాయక నిమజ్జనం కార్యక్రమంలో మరియు పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదరావు స్వీకరించి మేడ్చల్ మున్సిపల్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామ్రాయ్ యూత్ సభ్యులు యశ్వంత్ సింగ్, జితేంద్ర ప్రసాద్, అఖిల్ రెడ్డి, శ్రీకాంత్, ఉదయ్ సింగ్, ఆనంద్ రావు, శేఖర్ రెడ్డి, నాని, శివ, కుశ్వంత్ సింగ్, విశాల్, నిశ్వంత్ సింగ్, వంజరి సాయి, అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.



# సేవ దృష్టితో వైద్యం అందించాలి

- **హెల్త్ సిటీ మల్టీ స్పెషాలిటీ హాస్పిట ల్ ప్రారంభించిన ఆర్,ఎస్ ప్రవీణ్ కుమార్**

**బోడుప్పల్,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో హెల్త్ సిటీ స్పెషాలిటీ హాస్పిటల్ ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన బి.ఎస్.పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరై ఆస్పత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సేవ దృష్టితో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.పి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం అనిత రెడ్డి, జిల్లా ఇన్చార్జి గౌడ్ సుదర్శన్, ఉప్పల్ అసెంబ్లీ అధ్యక్షుడు గంధ మల్ల శ్రీనివాస్ మల్కాజ్గిరి ఇంచార్జ్ అసెంబ్లీ అధ్యక్షులు గౌతమ్ రాజ్, బోడుప్పల్ కార్పొరేషన్ అధ్యక్షులు వై ప్రశాంత్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఇటికల అంబేద్కర్,ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ మల్లె పోగు విజయరాజు , సీఈవో కొండ అప్పారావు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇంద్రానగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**మేడ్చల్, విశాలభారతి:** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ ఇంద్రానగర్ కాలనీలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమంలో పాల్గొని అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ నేడు సాయంత్రం జరిగే నిమజ్జనం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. నిర్వాహకులు పరుశురాం, మహేష్, నరేందర్, కృష్ణ, ప్రభాకర్, నవీన్, స్వామి, నాగరాజు, ఆంజనేయులు, వినయ్, సునీల్, సత్యం, నరసింహ, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ 108లో ఉద్యోగ అవకాశాలు

**మేడ్చల్ విశాలభారతి:** 108 అత్యవసర సర్వీసులో సేవలందించడానికి ఆస్పటల్ బేస్డ్ అత్యవసర మెడికల్ టెక్నీషియన్ మరియు డిస్టిక్ మేనేజర్ పోస్టులకు ఆసక్తికరమైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ వసంత్ ప్రకటనలో తెలిపారు. హాస్పిటల్ బేస్డ్ ఈఎంటి అర్హతలు బీఎస్సీ నర్సింగ్ జిఎన్ఎమ్ ఏఎన్ఎం ఎంపీహెచ్ డబ్ల్యూ చేసిన వారు ఉద్యోగానికి 26 సంవత్సరాల వయసు పైబడిన వారు అర్హులని తెలిపారు. జిల్లా మేనేజర్ పోస్ట్ ఉద్యోగానికి బీటెక్ మెకానికల్ ఐదు సంవత్సరాలు అనుభవం ఉండి 26 సంవత్సరాలు వయసు పైబడిన వారు ఉత్తీర్ణులైన వారిని ఎంపిక చేయబడును అని ఆసక్తి గల అభ్యర్థులు ఇంటర్వ్యూ నిర్వహించి తేదీ 25.09.2023 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎంపీడీవో ఆఫీస్ 108 కార్యాలయం నందు సంప్రదించగలరని అర్హులైన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు ఒక జిరాక్స్ షర్ట్ తో రాగలరని కోరారు మరిన్ని వివరాల కొరకు 9100799264 నెంబర్ కు సంప్రదించాలని కోరారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
04
శనివారం,
23 సెప్టెంబర్ 2023
హైదరాబాద్



# మున్సిపాలిటీ కమిషనర్ కు మతిస్థిమితం తప్పింది

- **బిజేవైఎం**
- **కమిషన్ల కోసం గుడిని కూల్చివేసేందుకు సిద్ధపడ్డ కమిషనర్.**
- **చిన్న ఉద్యోగస్తులను సైతం బెదిరిస్తున్న కమిషనర్.?**

**శామీర్ పేట్, విశాలభారతి:** ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ ప్రభుత్వం కల్పించే వసతులు చాలవన్నట్టు రియల్టర్లకు వత్తాసు పలుకుతూ వచ్చే కమిషన్ల కోసం గుడిని సైతం లెక్కచేయకుండా కూల్చి వేసేందుకు సిద్ధమైన తూముకుంట మున్సిపాలిటీ కమిషనర్ చావనైనా చస్తాం గాని గుడిని మాత్రం కూల్చనీయమని బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి నునెముంతల రవీందర్‌గౌడ్ అన్నారు. తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని ఎంఎంఆర్ కాలనీలో ఉన్న శ్రీ సిద్ది వినాయక గుడిని కూల్చేస్తామని కమీషనర్, పాలకులు ఆ కాలనీ వాసులను భయభ్రాంతులకు గురిచేసిన విషయం తెలుకున్న రవీందర్‌గౌడ్ కాలనీకి చేరుకుని అక్కడి ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని ఎంఎంఆర్ కాలనీలోని ప్రజల కోసం గత నాలుగు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన శ్రీ సిద్ధి వినాయక గుడిని కమీషనర్ కూల్చివేస్తాననడం సరైనది కాదన్నారు. మంత్రి మల్లారెడ్డికి చెందిన వ్యక్తులు పోతాయిపల్లి లోని సర్వే నెంబర్ 70, 71లో కొంత స్థలం కొనుగోలు చేయడంతో ఆ స్థలానికి రోడ్డు కోసం గుడిని తొలగిస్తాననడం హిందువుల మనోభావాలను దెబ్బతీయడమేనన్నారు.

మంత్రి మెప్పుకోసం శ్రీ సిద్ధి వినాయక గుడిని తొలగించాలని చూస్తే సహించబోయేది లేదని, బిజెవైఎం, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ప్రైవేటు ఉద్యోగం చేసుకునే మీరు గుడి విషయంలో జోక్యం చేసుకోవద్దని, అలా జోక్యం చేసుకుంటే ఉద్యోగాలు పోతాయని బెదిరించడం సమంజసం కాదని కమీషనర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గుడుల బాగుకోసం స్వంత నిధులు వెచ్చిస్తున్నానని చెబుతున్న మంత్రి మల్లారెడ్డి ఎంఎంఆర్ కాలనీలోని వినాయక గుడికి కూడా స్వంత నిధులు ఇవ్వాలని కోరారు. అనంతరం కాలనీ వాసులు మాట్లాడుతూ తూంకుంట మున్సిపాలిటీ ఎంఎంఆర్ కాలనీలో గత నాలుగు సంవత్సరాల క్రితం వినాయకుడి కోసం ఒక స్థలాన్ని ఏర్పాటు చేసుకున్నామని, గత సంవత్సరం వేధపండిత బ్రాహ్మణులచే శ్రీ సిద్ది వినాయక విగ్రహాన్ని ప్రతిష్ట చేసి గుడిని ఏర్పాటు చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సి వర్గీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

- **మంద కృష్ణ మాదిగ చేస్తున్న పోరాటం న్యాయమైనది**
- **కృష్ణ మాదిగ తప్పకుండా ఎస్సి వర్గీకరణ సాధించి తీరుతాడు**

**మేడ్చల్,విశాలభారతి:** ప్రస్తుతం నడుస్తున్న పార్లమెంట్ సమావేశంలో ఎస్సి వర్గీకరణ బిల్లు, ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ, ఢిల్లీ లోని జంతర్ మంతర్ దగ్గర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ తలపెట్టిన, మాదిగ జర్నలిస్టుల, మరియు మేధావుల తో నిర్వహించిన మహ ధర్నాకు, మద్దతు తెలిపిన గుండ్రోల్ల నర్సింగ్ రావు మునీరాబాద్ గ్రామ ఉప సర్పంచ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు బిజెపి ప్రభుత్వం 100 రోజులో వర్గీకరణ చేస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నరు, తొమ్మిదిన్నర సంవత్సరాలు గడుస్తున్న కాని వర్గీకరణ పై స్పష్టమైన మాట ఇవ్వకపోవడంతో మాదిగలు అంత బీజేపీని ద్రోహిగానే చూస్తున్నారని వారు మండిపడ్డారు, ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం నాన్చుడు ధోరణి మానుకొని వర్గీకరణ బిల్లు పైన స్పష్టమైన మాట ఇచ్చి మాదిగలకు న్యాయం చేయాలని వారు కేంద్ర ప్రభుత్వని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా ముఖేష్ రెడ్డి వర్ధంతి



**శేరిలింగంపల్లి,విశాల భారతి:** తెలంగాణ ఆర్ఎంపి పిఎంపి వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వెంకట్ రెడ్డి కుమారుడు ముఖేష్ రెడ్డి 10 వ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండ ఎక్స్ రోడ్లో ప్రెసెంట్ డెవలపర్స్ లో ముఖేష్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుమారు వందమంది దినసరి కూలీలకు పండు బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.అలాగే వారికి ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆర్ఎంపి,పిఎంపి వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ పరిశుభ్రత ఆరోగ్యం పై పలు సూచనలు చేస్తూ,సీజనల్ వ్యాధుల పట్ల, ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి సూచించారు.





# గణనాథులను దర్శించుకున్న నీలం మధు

**వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు**

**పటాన్‌చెరువిశాలభారతి:** ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్ పటాన్ చెరు మండలం బచ్చుగూడ, రామేశ్వరం బండ, భానూర్, ఇస్నాపూర్ గ్రామంలోని పద్మారావు నగర్ కాలనీ, తేజ కాలనీ, శ్రీ వివేకానంద గణేష్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాలను సందర్శించి గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో వినాయక మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయక మండపాల నిర్వాహకులు నీలం మధుకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# బీజేపి కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన గోదావరి అంజిరెడ్డి

**బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం**

**పటాన్ చెరువిశాలభారతి :** మండల కేంద్రమైన గుమ్మడిదల గ్రామానికి చెందిన బిజెపి నాయకులు కుమ్మరి సుధాకర్ 15 రోజుల ప్రమాదవశాత్తు క్రితం చెరువులో పడి చనిపోవడం జరిగింది. మృతుడికి ఇద్దరు కుమార్తెలు ఉన్నట్టు తెలుసుకున్న రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుమ్మరి సుధాకర్ కుమార్తెలకు 20 వేల చొప్పున రూ. 40,000/ చెక్కును సుధాకర్ భార్య రాణికి అందజేశారు. భారతీయ జనతా పార్టీ గుమ్మడిదల మండల అధ్యక్షుడు చింతల యాదగిరి ముదిరాజ్, యువ మోర్చా అధ్యక్షుడు అంజిరెడ్డి, కానుకుంట ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి, వార్డ్ నెంబర్ కిషోర్, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి భాస్కర్ గౌడ్, శక్తి కేంద్ర ఇంచార్జ బుచ్చగారి రామ్ రెడ్డి, అధ్యక్షులు కే. మురళి చారి, ఆర్. రాజశేఖర్ రెడ్డి, ఏ. అనిల్ రెడ్డి, రామ్ రెడ్డి, డీ. శ్రీనివాస్ యాదవ్, కె. ముత్యాల గౌడ్, గంగాధర్ గౌడ్, ఆర్. భాస్కర్ రెడ్డి, నాగరాజు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘర్షణ పుస్తకావిష్కరణ



**హైదరాబాద్,విశాల భారతి:** తెలంగాణ రచయితల సంఘం, పాలపిట్ట బుక్స్ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ కొండపల్లి నిహారిణి రాసిన ఘర్షణ పుస్తకావిష్కరణ సభ శుక్రవారం రాత్రి బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందిని సిద్ధారెడ్డి హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. సమాజం, కుటుంబం, కథలో ఘర్షణ లేని రోజు ఉండదన్నారు. ఘర్షలు ఉన్నచోట ప్రేమలు ఉండవని.. ఘర్షణలు వస్తుంటే సర్దుబాటు చేసుకోవాలని సూచించారు. చరిత్రలో కూడా సర్దుబాటు చేసుకోని వాళ్ళు ఆనాటి నుండి నేటి వరకు ఎవ్వరు లేరని.. రాజుల నుండి అందరూ సర్దుబాటు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో కందుకూరి శ్రీరాములు, తెలంగాణ అధికార భాషా సంఘం అధ్యక్షురాలు మంత్రి శ్రీదేవి, ప్రముఖ రచయితలు సుభద్రాదేవి, నెల్లుట్ల రమాదేవి, వాణి దేవులపల్లి, ప్రముఖ కవి బెల్లంకొండ సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## పటాన్ చెరు బిఆర్ఎస్ టికెట్ పై కెసిఆర్ పునరాలోచించాలి

**నీలం మధుకు మద్దతుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు**

**పటాన్ చెరు,విశాలభారతి:** పటాన్ చెరు బీఆర్ఎస్ టికెట్ పై ముఖ్యమంత్రి కెసిఆర్ పునరాలోచించి, నీలం మధుకు టిక్కెట్ ఇవ్వాలని కోరుతూ ముదిరాజ్ సంఘం నాయకులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. నీలం మధు ముదిరాజ్ కు మద్దతుగా రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. గత వారం జిన్నారం మండల కేంద్రంలో మొదలైన రిలే నిరాహార దీక్షలు వరుసగా కొనసాగుతుండగా, గుమ్మడిదల మండల కేంద్రంలో నీలం మధు కు మద్దతుగా సబ్బండ వర్గాలు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ టికెట్ల కేటాయింపులలో బీసీలను విస్మరించడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో గెలుపోటములను ప్రభావితం చేసే స్థాయిలో ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గానికి ఒక్క టికెట్ కేటాయించకపోవడం పట్ల విస్మయం వ్యక్తం చేశారు. తక్షణమే ముదిరాజులకు ఐదు అసెంబ్లీ సీట్లు, ముదిరాజ్ కార్పొరేషన్ కేటాయించాలని డిమాండ్ చేశారు. పటాన్ చెరులో అత్యధిక ఓటర్లున్న బిసి సామాజిక వర్గానికి పటాన్ చెరు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికైనా పునరాలోచించుకొని బీసీ వర్గాలకు టికెట్లు కేటాయించి న్యాయం చేయాలని కోరారు. పటాన్ చెరు ఎమ్మెల్యే టికెట్ బహుజన నాయకుడు నీలం మధు ముదిరాజ్ కి కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్యారెల మల్లేష్, గోపాల్, తుడుం శ్రీను, నాగరాజు, నర్సింలు, బిక్షపతి రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, అన్వర్, శంకరయ్య, అశోక్, సురేష్, శేఖర్, మల్లేష్, ప్రకాష్, సబ్బండ వర్గాలు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి వస్తే 100రోజుల్లో వర్గీకరణ అంటిరి

- బీజేపీకి 9ఏళ్ళైనా గుర్తుకు రావడం లేదా?
- మాదిగల పోరాటానికి న్యాయమైన ముగింపు ఇవ్వాలి.
- టిఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జాంగారి రవి.



**షాద్ నగర్,విశాలభారతి:** బి.జె.పి. అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఎస్.సి. వర్గీకరణ చేస్తామని చెప్పి 9 సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు ఎస్.సి. వర్గీకరణ చేయలేదని, ఇప్పటికైనా ఎస్ సి వర్గీకరణ స్వప్నంనెరవేర్చడం ద్వారా మాదిగల పోరాటానికి న్యాయమైన ముగింపు ఇవ్వాలని తెలంగాణ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్(టిఎంఎస్ఎఫ్) రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జాంగారి రవి కోరారు.ఈ శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్ సి వర్గీకరణ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ టిఎమ్మార్పియస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ధర్నా, నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో రెండు సార్లు ఎస్.సి. వర్గీకరణపై ఏకగ్రీవ తీర్మాణం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందని, కాని బిల్లు అమలులో కేంద్రం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు.ఎస్.సి. వర్గీకరణ చట్టబద్ధత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా సానుభూతితో కూడిన సరైన నిర్ణయం తీసుకొని భారతరత్న డా॥ బి.ఆర్. అంబేద్కర్ గారి ఆలోచన విధానాన్ని బలపరుస్తూ పెద్ద సామాజికవర్గమైన మాదిగ (చమార్), మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలని, గతంలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని తక్షణమే ఎస్.సి. వర్గీకరణ బిల్లు ఉషామెహ్రా కమిషన్ ఆధారంగా రెండు తెలుగు రాష్ట్రాలలో ఎస్.సి.ల జనాభా దామాష ప్రకారం ఎ, బి, సి, డి, బిల్లు పార్లమెంటు సమావేశాల్లో చట్టబద్ధత పొందే విధంగా చూడాలని టిఎమ్మార్పియస్ రాష్ట కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. ముప్పై ఏళ్ళుగా ఎస్.సి వర్గీకరణకు మద్దతు తెలిపిన బిజేపీ ప్రస్తుతం సంపూర్ణ మెజారిటీతో కేంద్రంలో అధికారంలో ఉండి కూడా ఎందుకు పార్లమెంట్ లో బిల్లు పెట్టడం లేదో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్.సి వర్గీకరణ చేయకుంటే తెలంగాణ రాష్ట్రంలో యాభై లక్షల జనాభా కలిగిన మాదిగ, ఉప కులాల ప్రజలు బీజేపీని రాజకీయంగా భూస్థాపితం చేస్తారని హెచ్చరించారు.టిఎమ్మార్పియస్ ఢిల్లీ ధర్నాకు వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షుడు సింగపాగ జంగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కర్రే కృష్ణయ్య, నాయకులు బాలరాజు, కుమార్, శ్రీను, వరప్రసాద్, శివ, ప్రవీణ్, బిక్షపతి, విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.



## వినాయక మండపాలను సందర్శించిన పాండురంగారెడ్డి

**విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు**

**పటాన్ చెరువిశాలభారతి :** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి దర్శించుకున్నారు. ఆయా మండపాల్లో ఆయన విగ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, బిజిలి రాజు, నవనీత జగదీష్, మంజుల ప్రమోద్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శేఖర్, చౌటకూరి మైపాల్ రెడ్డి, ఆంజనేయులు, కొల్లూరి యాదగిరి, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## రెండు శతాబ్దాల క్రితమే రాడికల్ ఫెమినిస్ట్ గురజాడ

- వర్తమాన భవిష్యత్తుని, స్మరించుకోవడమే గురజాడ దర్శనికత
- హెచ్ సి యు ప్రొఫెసర్ గుండెమెడ రాజు
- ఆచార్య దార్ల వెంకటేశ్వర్లు




**శేరిలింగంపల్లివిశాల భారతి:** గురజాడను ,ఆయన సాహిత్యాన్ని స్మరించుకోవడమంటే గతాన్నీ, వర్తమానాన్నీ,భవిష్యత్తునీ చర్చించుకోవడమేనని అది గురజాడలోని దార్శనికతకు నిదర్శనమని హెచ్ సి యు సోషియాలజీ ప్రొఫెసర్ గుండెమెడ నాగరాజు వ్యాఖ్యానించారు. గత రెండు రోజులుగా జరుగుతున్న మహాకవి గురజాడ అప్పారావు జీవితం రచనలు జాతీయ సదస్సులో భాగంగా రెండవరోజు శుక్రవారం ఉదయం అంతర్జాల సదస్సు ప్రారంభ సభలో ఆచార్య గుండెమెడ నాగరాజు కీలకోపన్యాసం చేశారు. గురజాడ అప్పారావు రెండు శతాబ్దాల క్రితమే రాడికల్ ఫెమినిస్ట్ భావజాలాన్ని వ్యాప్తి చేశారని ఆచార్య నాగరాజు వ్యాఖ్యానించారు. గురజాడ చిత్రించిన కన్యక పాత్ర ఆత్మ స్వీయ రక్షణలో భాగంగానే చూడాలని, ఆ నాడు రాజరిక నియంతృత్వ ధోరణిని తిరుగుబాటు చేసే సామాన్య స్త్రీకి ప్రతీక ఆయన అన్నారు.

గురజాడ అప్పారావు గారు మా ముత్తాత కావడం మా జీవితంలో ఒక అదృష్టమని ఆ వంశంలో పుట్టినందుకు తాము ఎంతో గర్వపడుతున్నామని ముఖ్య అతిథిగా పాల్గొన్న గురజాడ ముని మనవరాలు,గురజాడ ఫౌండేషన్ అమెరికా వ్యవస్థాపక అధ్యక్షులు గురజాడ అరుణ అన్నారు. నేడు ఆయన జీవితం, ఆయన రచనలు ప్రజలు సొత్తు అని ఆమె వ్యాఖ్యానించారు. అసమ్మతి పత్రం చాలావిలువైనదని గురజాడ అప్పారావు భావించేవారని ఆయన మునిమనవడు గురజాడ రవీంద్రుడు చెప్పారు. రెండు రోజులుగా జరుగుతున్న గురజాడ అప్పారావు జీవితం రచనలపై జరుగుతున్న అంతర్జాతీయ సదస్సు ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా గురజాడ రవీంద్రుడు పాల్గొని మాట్లాడారు. గురజాడ విశిష్ట అతిథిగా ఆచార్య ఎన్.ఈశ్వర్ రెడ్డి, గౌరవ అతిథులుగా ఆచార్య జె.వి.రమణ, ఆచార్య శ్రీపురం యజ్ఞశఏఖర్ పాల్గొన్నారు. ఈప్రారంభ సభకు ఆచార్య ఎం.గోనానాయక్, ముగింపు సభకు ఆచార్య పిల్లలమర్రి రాములు అధ్యక్షత వహించారు. మధ్యలో వివిధ సమావేశాలకు ఆచార్య డి.విజయలక్ష్మి, డా.భూక్య తిరుపతి, డా.బాణాల భుజంగరెడ్డి, డా.డి.విజయకుమారి అధ్యక్షులు సుమారు ముప్పై పత్రాలు సమర్పించారు.

ముగింపు సదస్సులో కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు, భాషాశాఖ డైరెక్టర్ ఆచార్య ఎం.రామనాథం నాయుడు సమాపనోత్సవ ప్రసంగం చేశారు. విశిష్ట అతిథిగా గురజాడ ఫౌండేషన్ ఇండియా కార్యదర్శి పి.గోవిందరావు, గౌరవ అతిథులుగా ఆలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు డా.ఖాసీం పఠాన్ ఖాన్, డా.సుంకరగోపాల్ పాల్గొన్నారు. ఈ రెండు రోజులు సదస్సులో గురజాడ జీవితం, సాహిత్యం, భావజాలం, భాషాదృక్పథం, గేయాలు, కన్యాశుల్కం నాటకం తదితర అంశాలపై డా.చిల్లర భవానీ దేవి, రామరాజు విశాలాక్షి, డా.శైలమ్మ, డా. స్వర్ణలత, డా.వైరాగ్యం ప్రభాకర్, మొగిలిచెందు సురేష్ తదితరులు సుమారు నలభై ఐదు పత్రాలను సమర్పించారు. ఈ నివేదికను సదస్సు సహ సంచాలకులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు నివేదించారు. ఈ సదస్సులో డా.సంగీతరావు, డా.అనంత శంకర్, డా.రాగ్యా నాయక్, మధుసూదన్ దయాకర్, వనజ, ఈర్ల కమలాకర్ , తుల్లూరు రవి, నవీన్, ప్రసూన, భూక్య కాశీరామ్ తదితరులు పాల్గొన్నారు.




# జర్నలిస్టుల ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్

- జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లప్పడూ సంపూర్ణ సహకారం అందిస్తాం
- నియోజకవర్గ పరిధిలోని వంద మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో జర్నలిస్టులది కీలకపాత్ర
- జర్నలిస్టుల సంక్షేమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ కృషి అభినందనీయం
- ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ

**పటాన్ చెరువిశాలభారతి :** ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారిదిగా పనిచేస్తూ, తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎల్లప్పుడు పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో విధులు నిర్వర్తిస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటున్నామని తెలిపారు.

గురువారం సాయంత్రం పటాన్ చెరు పట్టణం లోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో..పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలలో పనిచేస్తున్న 100 మంది జర్నలిస్టులకు ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, నియోజకవర్గ ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. వీరితో పాటు కాజిపల్లి గ్రామానికి చెందిన 30 మంది రోడ్డు నిర్వాస బాధితులకు పట్టాలను అందచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాలు చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో లోటుపాట్లు ఉంటే వార్తల ద్వారా తెలియచేయాల్సిన గురుతర బాధ్యత మీడియాపై ఉందన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ దేశంలోనే మొట్టమొదటిసారిగా 100 కోట్ల రూపాయలతో సంక్షేమ నిధిని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. మొదటి విడతగా ప్రభుత్వ గుర్తింపు కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని, రెండో విడతలో అర్హులై ఉండి అక్రిడేషన్ కార్డు లేని జర్నలిస్టులకు సైతం ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూములు అందజేస్తామని హామీ ఇచ్చారు. గత సంవత్సరం 60 లక్షల రూపాయల సొంత నిధులతో వందమంది జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ చేయించడం జరిగిందని గుర్తు చేశారు.. భవిష్యత్తులోనూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

**ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కృషి అభినందనీయం..**

**- ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ**

పటాన్ చెరు నియోజకవర్గంలో జర్నలిస్టుల సంక్షేమానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కృషి అభినందనీయమని ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ప్రశంసించారు. రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా 60 లక్షల రూపాయలతో జర్నలిస్టుల కోసం ఆరోగ్య బీమా చేయించడం చారిత్రాత్మకమని అన్నారు. దీంతో పాటు సొంతింటి కలను సాకారం చేసేలా ఒకేసారి వందమంది జర్నలిస్టులకు అత్యంత ఖరీదైన ప్రాంతాలలో ఇంటి స్థలాలు కేటాయించడం వ్యక్తిగతంగా తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. భవిష్యత్తులోనూ జర్నలిస్టుల సంక్షేమానికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ జర్నలిస్టు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. అనంతరం మండలాల వారిగా పూర్తి పారదర్శకతతో డ్రా పద్ధతి ద్వారా ప్లాట్లను కేటాయించారు. అనంతరం ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. పట్టాలను మహిళల పై అందించడం జరిగిందని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, జడ్పిటిసిలు సుధాకర్ రెడ్డి, సుప్రజా వెంకట్ రెడ్డి, కుమార్ గౌడ్, ఎంపీపీలు సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, దేవానందం, ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు తుమ్మల పాండురంగారెడ్డి, లలిత సోమిరెడ్డి, రోజా బాల్ రెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కార్పొరేటర్లు పుష్ప నగేష్, మాజీ ఎంపీపీలు యాదగిరి యాదవ్, శ్రీశైలం యాదవ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, ఆయా మండలాల తహసిల్దార్లు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, వెంకటేష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండలాల, డివిజన్ల అధ్యక్షులు అఫ్జల్, రాజేష్, షేక్ హుస్సేన్, దేవేందర్ యాదవ్, పాండు, అయ్యా గ్రామాల ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.






# గ్రామాల సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ. 3 కోట్ల 45 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం

**పటాన్ చెరువిశాలభారతి :** గత ప్రభుత్వాల హయాంలో నిధుల కొరతతో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన గ్రామాలు నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండల పరిధిలోని భానూరు, నందిగామ గ్రామాలలో మూడు కోట్ల 45 లక్షల రూపాయల అంచనా భయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను స్థానిక ప్రజాప్రతినితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ఎమ్మెల్యేను భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు.

పాటి గ్రామంలో 15 లక్షల రూపాయలతో చేపట్టనున్న దర్గా ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో ఆయన మాట్లాడుతూ.. 60 ఏళ్లలో చేయలేని అభివృద్ధి పనులను గత 10 సంవత్సరాలలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేసి చూపెట్టడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి ఇంటికి రక్షిత మంచి నీరు, కల్యాణ లక్ష్మి, రైతుబంధు, దళిత బంధు, బీసీ బందు, గృహలక్ష్మి, ఆరోగ్య లక్ష్మి, కెసిఆర్ కిట్ , ఓవర్సీస్ స్కాలర్షిప్లు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందజేయడంతో పాటు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలను వర్తింపజేస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. నందిగామ, భానూరు గ్రామాల పరిధిలో గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నిర్మించిన దుకాణాల సముదాయాల ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, సర్పంచులు ఉమావతి గోపాల్, శ్రీనివాస్, లక్ష్మణ్, ఎంపీటీసీలు నాగజ్యోతి లక్ష్మణ్, యాదగిరి, కార్పొరేటర్లు పుష్ప నగేష్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, స్వామి గౌడ్, శ్యాం సుందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

**- ఎమ్మెల్యే గాంధీ**



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం కృషి చేస్తానని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో రూ. 1.64 కోట్లతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్లు,వరద నీటి కాల్వల నిర్మాణం పనులకు శుక్రవారం స్థానిక కార్పొరేటర్ తో కలిసి శంకుస్థాపన చేశారు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని సీఎం కెసిఆర్ మార్గదర్శకంలో మంత్రి కేటీఆర్ సహకారంతో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు,కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సాయి నగర్ కాలనీలో గణపయ్యకు పూజలు

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ శ్రీ సాయి నగర్ కాలనీ అశోసియేషన్ వారి ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ వద్ద ప్రతిష్టించిన గణపతి నాల్గవ రోజు శ్రీ లక్ష్మీ రమేష్ & లహరి ప్రసన్న రెడ్డి. పూజ కార్యక్రమంలో స్థానిక 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి. 2వ డివిజన్ కార్పొరేటర్ కేతవత్ సుభాష్ నాయక్ సందర్శించి గణనాధుని పూజలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పూజ కార్యక్రమంలో శ్రీ సాయి నగర్ కుటుంబ సభ్యులు,25వ డివిజన్ కాలనీ వాసులు,పెద్దలు,మహిళలు పాల్గొన్నారు..

# అంగన్ వాడిల న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలి

- పరిష్కరించకపోతే సమ్మె ఉధృతం చేస్తాం
- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్
- అంగన్వాడీల నిరసనలకు సంఘీభావం




**శేరిలింగంపల్లి,విశాలభారతి:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మార బోయిన రఘునాథ్ యాదవ్ అన్నారు.తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (సీఐటీయూ, ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఈ నెల11 న చేపట్టిన ఆందోళన 11 రోజులుగా కొనసాగుతున్న ప్రభుత్వం నుండి ఎలాంటి సమాధానం రావడం లేదని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.11 రోజుల నుండి శేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న వారికి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ అంగన్వాడీల నిరసనలో శుక్రవారం పాల్గొని వారికి సంఘీభావం ప్రకటించారు.

ఈ సందర్భంగా రఘునాథ్ యాదవ్ అంగన్వాడీ వర్కర్స్ నూ ఉద్దేశించి మాట్లాడుతూ... అంగన్ వాడి ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడితే భయపడే ప్రసక్తే లేదన్నారు.నిర్బంధం విధిస్తే పోరాటం మరింత ఎగిసిపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకెళ్లిన,నిరసన వ్యక్తం చేసి,వినతి పత్రాలు అందజేసినప్పటికీ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని విచారం వ్యక్తం చేశారు.అందుకే సమ్మెకు దిగాల్సి వచ్చింది అన్నారు.కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ,పిఎఫ్ అమలు చేయాలని, గ్రాటిట్యూట్ ఇవ్వాలని,రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు పది లక్షలు, ఆయాలకు ఐదు లక్షలు ఇవ్వాలని,ప్రమాద బీమా 20 లక్షలు ఇవ్వాలని, పని భారం తగ్గించాలని, ప్రతి సెంటర్ కు రెండు లక్ష రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే అంగన్వాడీల సమస్యల పరిష్కారం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు గౌడ్,కుమార్ సాగర్, పవన్,చరణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# గడపగడపకి కాంగ్రెస్ పార్టీ ప్రచారం

**ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలి.**

**బోడుప్పల్,విశాలభారతి:** మేడ్చల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త సుశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ యొక్క సమీక్ష సమావేశాన్ని బోడుప్పల్ మున్సిపాలిటీ చెంగిచెర్లలో నిర్వహించడం జరిగింది ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా తమిళనాడు యువజన కాంగ్రెస్ సెక్రెటరీ యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ సింధుజ రాజు మరియు తెలంగాణ యువజన కాంగ్రెస్ కార్యదర్శి రుకువర్ధన్ రెడ్డి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గణేష్ నాయక్ మరియు మేడ్చల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు ప్రశాంత్ మల్లికార్జున్ రెడ్డి, యువజన కాంగ్రెస్ కార్యదర్శులు కార్తిక్ యాదవ్, వంశీ మరియు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప వివిధ మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మరియు వివిధ మున్సిపాలిటీల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సమీక్ష సమావేశంలో పాల్గొనడం జరిగింది ..ఈ సమీక్ష సమావేశంలో సింధుజ మరియు రుక్కువర్ధన్ మరియు సుశాంత్ మాట్లాడుతూ 2024 ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో,కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కృషి చేయాలని, గతంలో జూడో యాత్రలో భాగంగా గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో సుమారు 2000 వీళ్లకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం సాధించింది అదే స్ఫూర్తితో మరింత ఉత్సాహంతో జిల్లా వ్యాప్తంగా ప్రతి గడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు ఉచిత పథకాలు చేరే విధంగా కార్యకర్తలు సైనికుల మాదిరిగా కృషి చేయాలని, అదే క్రమంలో ప్రజా సమస్యలను తెలుసుకుంటూ, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగట్టాలని, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# బిఆర్ఎస్ అరాచకపాలనకు అంతం పలికేందుకు ప్రజలు సిద్ధమయ్యారు

- తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో ఒకే కుటుంబం లాభపడింది.
- అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపేందుకు కాంగ్రెస్ తో చేతులు కలపండి.
- టిపిసిసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్.



**షాద్ నగర్,విశాలభారతి:** బిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనతో ప్రజలు విసుగుచెంది ఉన్నారని,ఎప్పుడు ఎన్నికలు జరిగినా కేసీఆర్ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని టిపిసిసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చౌదరి గూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు ఆధ్వర్యంలో ధర్మనాయక్ తాండా గ్రామ పంచాయతీ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు మంగ్యాతో పాటు వార్డు సభ్యులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వీర్లపల్లి శంకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి వీర్లపల్లి శంకర్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తెచ్చే శక్తి కేసీఆర్ కు ఎక్కడిదని,తెలంగాణ ప్రజల కోసం కాంగ్రెస్ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిందన్నారు.కాని

తెలంగాణ తెచ్చిన క్రెడిట్ అంతా తనదే అన్నట్లు కేసీఆర్ తీరు ఉందని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో ఒకే కుటుంబం లాభపడిందని శంకర్ అన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి తీరుతుందని, తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు తమ ఓటు ద్వారా కృతజ్ఞతలు తెలిపేందుకు ప్రజలు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. అధికారంలోకి రాగానే ఇచ్చిన వాగ్దానాలను అమలుచేసి తీరుతామన్నారు. మహిళలకు పెద్దపీటవేస్తూ, విద్య, వైద్యానికి ప్రాధాన్యతనిస్తూ, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, కౌలు రైతులు, రోజువారి కూలీలకు భరోసానిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ హామీలను ఇచ్చిందన్నారు. ప్రజలంతా ఎన్నికలు ఎప్పుడు వస్తాయో ఈ అరాచకపాలనకు అంతం ఎప్పుడో అనే ఆలోచనలో ఉన్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ధర్మానాయక్ తండా వార్డు సభ్యుడు హనుమంతు, నంద్యా నాయక్ తండా, దాస్య తండా, గాంగ్య తండాలనుండి రాములు, హనుమంతు, శంకర్, బాలు, శ్రీకాంత్, శంకర్, నరేష్, లక్ష్మణ, సునీల్, రాంచందర్, రమేశ్, సంతోష్, అనిల్, సునీల్, గౌసియా, లాలు తో పాటుగా 40 మంది బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.




# 33%మహిళా బిల్లుకు వ్యతిరేకంగా ధర్మ సమాజ్ పార్టీ నిరసన

**హైదరాబాద్,విశాల భారతి:** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 33 శాతం మహిళా బిల్లును వ్యతిరేకిస్తూ ధర్మ సమాజ్ పార్టీ నిరసన వ్యక్తం చేసింది. హైదరాబాద్ జిల్లా కన్వీనర్ లింగస్వామి ఆధ్వర్యంలో అంబర్పేట్ మూసారంబాగ్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ 33 శాతం మహిళా బిల్లు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా లింగస్వామి మాట్లాడుతూ 90 శాతం ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీలకు 85% వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏఆర్ రెహమాన్, హనుమంత్, సైదులు, మల్లేష్, కృష్ణ, రాజేష్, యు బి రాములు, మహేష్, రాంబాబు, సాయి కృష్ణ, రవి, ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

# మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత



**అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగా రెడ్డి**

**పటాన్ చెరువిశాలభారతి :** మున్సిపల్ పరిధిలోని కాలనీలో మెరుగైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 6వ వార్డ్ పిజెఆర్ ఎన్క్లేవ్ లో 15 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత మరుగునీటి డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతికి తాపు లేకుండా పారదర్శకంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, అలాగే అమీన్ పూర్ మున్సిపాలిటీ క్లీన్ అండ్ గ్రీన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మహాదేవరెడ్డి, కల్పన ఉపేందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శేఖర్, మహేందర్ రెడ్డి, నల్ల మాధవరెడ్డి, కొండకల శ్రీనివాస్, కొల్లూరి యాదగిరి, చౌటకూరి మైపాల్ రెడ్డి, ఆంజనేయులు, కాలనీ వాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 26న, పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ఓయూ,విశాలభారతి:** ఆంధ్ర మహిళా సభ కాలేజ్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం సెప్టెంబర్ విజయవంతం చేయాలని కళాశాల కార్యదర్శి డాక్టర్ వాణి ఒక ప్రకటనలో చెప్పారు. ఆంధ్ర మహిళా సభ కాలేజ్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ లో చదివిన బిఈడి, బిఈడి స్పెషల్, ఎంఈడి ,పీజీ డిప్లమో తదితర కోర్సులు పూర్తి చేసుకుని ఇప్పటిదాకా దాదాపు 10,000 మంది విద్యార్థులు పట్టాలని తీసుకుని వివిధ రంగాల్లో స్థిరపడ్డారని తెలియచేశారు. వీరందరూ ఈ సమ్మేళనంలో పాల్గొననున్నాట్లు తెలిపారు.కాలేజీ ఆవరణలో డాక్టర్ జనపాటి వరలక్ష్మి సమావేశ మందిరంలో ఈ సమ్మేళనం జరుగుతుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9 4 4 0 6 7 0 0 4 6 ,9000596158 నెంబర్స్ చేంజ్ సంప్రదించాలని కోరారు.



# బీసీల ఐక్యత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**బీసీల ఐక్యత వేదిక చైర్మన్ భేరి రామచందర్ యాదవ్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** జనాభా ప్రాతిపదికన బీసీలకు వారి దామాషా ప్రకారం హక్కులను కేటాయించాలని భేరి రామచందర్ యాదవ్ కోరారు.శేరిలింగంపల్లి బిసి ఐక్యవేదిక చైర్మన్ బేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో నెహ్రూ నగర్ కాలనీలో జై భవాని యువజన విభాగం యువకులతో కలిసి శుక్రవారం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బీసీ ఐక్య వేదిక చైర్మన్ భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ బీసీల ఐక్యత కోసం,ప్రతి బీసీలు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ముఖ్యంగా బీసీ యూత్ సభ్యులు బీసీల ఐక్యమత్యానికి ప్రత్యేకంగా, సామాజిక,రాజకీయ,ఆర్థికంగా వెనుకబడిన కులాల వారికి అవకాశాలు కల్పించేందుకు బాధ్యతగా కృషి చేయాలని అన్నారు.బీసీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దామాషా పద్ధతిన సమానవాట కల్పించాలని డిమాండ్ చేశారు.సమావేశంలో పాల్గొన్నవారు తిరుమలేష్ యాదవ్, శివ, మహేష్, సాయి, ఆర్ మహేష్, ప్రవీణ్ యాదవ్, మధు ముదిరాజ్, మహేష్ పద్మశాలి, రాజు గౌడ్, మరియు యువ నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు పరిశోధన ఆధారిత బోధనా వ్యూహాలు అందించాలి

**సి ఎఫ్ ఆర్డీ ఆధ్వర్యంలో ఎన్ఎ రీసెర్చ్ బేస్డ్ పెడగోగికల్ వర్క్‌షాప్**



**ఓయూ,విశాలభారతి:** ఓయూ సి ఎఫ్ ఆర్డీ మంచి విద్య ఒక విద్యార్థి మంచి పౌరుడిగా ఎదగడానికి, సమాజాభివృద్ధికి దోహదపడేలా దిశానిర్దేశం చేసి బాటలు వేసే వెలుగు ఈ అంశం గురువారం ఉస్మానియా యూనివర్సిటీలో సెంట్రల్ ఫెసిలిటీస్ ఫర్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (CFRD) ఆధ్వర్యంలో "లైఫ్ సైన్స్ టీచర్స్ కోసం రీసెర్చ్ బేస్డ్ పెడగోగికల్ టూల్స్" అనే విషయం పై మూడు రోజుల వర్క్‌షాప్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా సెషన్‌కు ముఖ్య అతిథిగా హాజరైన ఉస్మానియా యూనివర్సిటీలోని ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి, టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్, ఐటీఈ అండ్ సీ డైరెక్టర్, ప్రొ. ఈ. విద్యాసాగర్ పాల్గొని మాట్లాడుతూ. ఉపాధ్యాయులు పరిశోధన ఆధారిత బోధనా వ్యూహాలు అమలు చేయడం ద్వారా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. యూట్యూబ్, కోర్సురా, మొదలైన బహుళ అభ్యాస వనరుల ఈ యుగంలో, ఉపాధ్యాయుని పని సృజనాత్మకత మరియు వనరులను పెంపొందించడానికి విద్యార్థికి బోధనా వ్యూహాలను ఆవిష్కరించడం కోసం ఉపయోగపడుతుంది అన్నారు. సెషన్‌కు గౌరవ అతిథి, ఓయూలోని హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ డైరెక్టర్, ప్రొ. సి వి రంజని, విద్యార్థి కెరీర్ లక్ష్యాల పట్ల లోతు మరియు అంకితభావం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మరియు ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలను మెరుగుపరచడంలో ఇటువంటి వర్క్‌షాప్‌ల ప్రాముఖ్యతను ఉదహరించారు. కన్వీనర్ మరియు సి ఎఫ్ ఆర్డీ డైరెక్టర్, ప్రొ. సందీప్త బూర్గుల మాట్లాడుతూ. తమ బోధనా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని మరియు సాంకేతిక పరిణామాలను నిరంతరం నవీకరించాలని మరియు వారి బోధనా పద్ధతుల్లో వాటిని పొందుపరచాలని పిలుపునిచ్చారు. కెరీర్‌లో భాగంగా సైన్స్ రంగాన్ని ఎంచుకునేలా విద్యార్థులను ప్రేరేపించేందుకు ఇది చాలా కీలకమని ఆమె అన్నారు. ఆమె మూడు రోజుల కార్యక్రమంలో చేపట్టిన కార్యకలాపాలను వివరించారు. ఇందులో పాల్గొనేవారి కోసం అనేక ప్రయోగాత్మక కార్యాచరణ ఆధారిత సెషన్‌లు ఉన్నాయి. హైదరాబాద్‌లోని ఆర్కస్ థెరప్యూటిక్స్ సైట్ హెడ్ డాక్టర్ విద్యా జొన్నలగడ్డ, వర్క్‌షాప్ రిసోర్స్ పర్సన్, క్లాస్‌రూమ్ టీచింగ్‌లో యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్ యొక్క ప్రాముఖ్యతను బోధించడానికి సాధారణ నమూనాలను ఉపయోగించి అనేక హ్యాండ్‌ఆన్ కార్యకలాపాలను నిర్వహించారు. విద్యార్థి యొక్క అభ్యాస సామర్థ్యాలను మెరుగుపరచడానికి క్లాస్‌రూమ్ టీచింగ్‌లో ముఖ్యమైన భాగంగా సూచించే ఆధారిత అభ్యాసం యొక్క ప్రాముఖ్యతను ఆమె వివరించారు. ఇవి రోట్ లెర్నింగ్ పద్ధతుల కంటే ముఖ్యమైనవి. ఓయూలోని మైక్రోబయాలజీ విభాగం చైర్‌పర్సన్ మరియు ఈవెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ హమీదా బీ మాట్లాడుతూ. ఆత్మవిశ్వాసం కలిగించడానికి సమస్యలపై పూర్తి స్పష్టత ఉండాలని మరియు విద్యార్థులు శాస్త్రీయ స్వభావం మరియు పరిశోధనా నైపుణ్యాలను పెంపొందించడానికి ఉత్సాహంగా పని చేయాలని కోరారు. ఉపాధ్యాయులు తమ తరగతి గది బోధనా వ్యూహాలను మెరుగుపరచడం ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంలో నైపుణ్యం సాధించాలని ఆమె గమనించారు. తెలంగాణలోని కళాశాలల నుండి పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు విస్తరించిన అడెల్ఫీ విశ్వవిద్యాలయం

- 2023 ఫాల్ సీజన్ కు స్టూడెంట్లకు స్వాగతం
- యూనివర్సిటీ హబ్‌తో భాగస్వామ్యం

**విశాల భారతి, హైదరాబాద్:**
అమెరికాలో న్యూయార్క్ నగరానికి తూర్పున కేవలం 23 మైళ్ల దూరంలో ఉండి, 125 సంవత్సరాలకు పైగా విశేషమైన వారసత్వం కలిగిన అడెల్ఫీ విశ్వవిద్యాలయం భారతదేశంలోని హైదరాబాద్ నుంచి విద్యార్థులకు నేరుగా ప్రవేశాలు కల్పిస్తున్నట్లు సగర్వంగా ప్రకటించింది. హైదరాబాద్ లోని ఆదిత్య పార్క్ హోటల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈ ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా అడెల్ఫీ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ అండ్ పబ్లిక్ హెల్త్ డీన్ డాక్టర్ డెబోరా హంట్ మాట్లాడుతూ, ‘‘మా సంస్థ ప్రపంచవ్యాప్తంగా విద్యార్థుల ఉన్నతవిద్యకు దిక్సూచిగా ఉంది. భారతదేశంలోని హైదరాబాద్ నగరానికి కూడా మా పరిధిని విస్తరించడం మాకు చాలా సంతోషంగా ఉంది. మా వైవిధ్యమైన గ్లోబల్ స్టూడెంట్ బాడీ మా ప్రాంగణాన్ని సుసంపన్నం చేస్తుంది. అది మేము అందించే విద్య నాణ్యతను పెంచుతుంది’’ అని చెప్పారు. హెల్త్ కేర్ ఇన్ఫర్మేటిక్స్, బిజినెస్ ఎనలిటిక్స్‌లో మాస్టర్ ఆఫ్ సైన్స్ ప్రోగ్రాంలను అందిస్తున్న ఈ విశ్వవిద్యాలయం.. 2023 ఫాల్ సెమిస్టర్ కోసం విద్యార్థులకు స్వాగతం పలుకుతోంది. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఇంటర్నేషనల్ సర్వీస్ పార్టనర్ యూనివర్సిటీ హబ్ భాగస్వామ్యంతో అడెల్ఫీ విశ్వవిద్యాలయం విద్యార్థులను ఎక్కువగా చేర్చుకుంటోంది. ఇందులో భాగంగా, ప్రస్తుత కాలానికి బాగా అవసరమైన సప్లై చైన్ మేనేజ్‌మెంట్, కంప్యూటర్ సైన్స్ వంటి కొత్త కోర్సులను 2024 స్ప్రింగ్ సీజన్ కోసం ప్రవేశపెడుతోంది.

ఈ సందర్భంగా అడెల్ఫీ యూనివర్సిటీ రాబర్ట్ బి .విలంస్టాడ్ స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ డాక్టర్ మేరీ ఆన్నే హైలాండ్ మాట్లాడుతూ, ‘‘అమెరికాలో వ్యాపారం, సాంకేతిక ఆవిష్కరణలలో న్యూయార్క్ నగరం ముందంజలో ఉంది. సమూల మార్పులతో కూడిన విద్యాప్రయాణంలో భాగంగా ఈ డైనమిక్ ఎకనమిక్ హబ్ లో విద్యార్థులను నిమగ్నం చేయడం మాకు సంతోషంగా ఉంది’’ అని చెప్పారు. అడెల్ఫీ యూనివర్సిటీలోని బిజినెస్ ఎనలిటిక్స్, హెల్త్ ఇన్ఫర్మేటిక్స్ ప్రోగ్రాంలలో ఎంఎస్ కోర్సులు హైబ్రిడ్ నమూనాలో ఉంటాయి. ప్రతి టర్మ్‌లో ఆన్ లైన్, ప్రత్యక్ష తరగతులు రెండూ ఉంటాయి. ఈ విధానం ప్రపంచ కనెక్టివిటీ, కమ్యూనికేషన్, క్రిటికల్ థింకింగ్‌కు ప్రోత్సాహం లభిస్తుంది. విశ్వవిద్యాలయ లీడర్‌షిప్, ప్రోగ్రాం ప్రొఫెసర్లు విద్యార్థులతో చురుకుగా పాల్గొంటారు. డాక్టర్ హంట్ మాట్లాడుతూ,‘‘మా కోర్సులు విద్యార్థుల అవసరాలను తీర్చేలా రూపొందించాం. అదే సమయంలో మా ప్రపంచ బాధ్యతను అవి నొక్కి చెబుతాయి. ఇప్పుడు, భవిష్యత్తులో మా విద్యార్థులకు ఉత్తేజకరమైన కెరీర్ అవకాశాలకు తలుపులు తెరిచే అత్యంత డిమాండ్ ఉన్న కోర్సులు అందించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము’’ అన్నారు. 1896లో స్థాపించిన అడెల్ఫీ విశ్వవిద్యాలయం.. అమెరికాలో అత్యంత పురాతన ప్రైవేట్ లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయాలలో ఒకటిగా ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. ఇది వేగంగా అభివృద్ధి చెందుతున్న న్యూయార్క్ విశ్వవిద్యాలయాలలో ఒకటి. 43 రాష్ట్రాలు, 72 దేశాల నుంచి విద్యార్థులు ఇక్కడకు వస్తుంటారు.



ఈ సంస్థ అమెరికా న్యూస్ & వరల్డ్ రిపోర్ట్ నుంచి ఉత్తమ జాతీయ విశ్వవిద్యాలయాలలో ఒకటిగా గుర్తింపు పొందింది. యూనివర్సిటీ హబ్‌తో భాగస్వామ్యంలో భాగంగా అడెల్ఫీ విశ్వవిద్యాలయం భారతదేశంలో "స్పాట్ అడ్మిషన్స్" కార్యక్రమాలను నిర్వహించనుంది. ఈ సమావేశాలు నిర్దిష్ట కోర్సులను అన్వేషించడానికి, అడెల్ఫీ ప్రవేశాల ప్రతినిధులు, నాయకత్వంతో కలిసి మాట్లాడేందుకు, విద్యా నైపుణ్యం, కెరీర్ పురోగతి వైపు వారి ప్రయాణాన్ని ప్రారంభించడానికి విద్యార్థులు, వాళ్ల కుటుంబాలను ఆహ్వానిస్తాయి.

**అడెల్ఫీ విశ్వవిద్యాలయం గురించి..**
న్యూయార్క్ నగరంలో ఉన్న అడెల్ఫీ విశ్వవిద్యాలయం, విద్యార్థుల జీవితాలను మార్చడంలో నిబద్ధతకు ప్రసిద్ధి చెందిన జాతీయస్థాయి డాక్టోరల్ పరిశోధన విశ్వవిద్యాలయం. చిన్న తరగతులు, ప్రసిద్ధ అధ్యాపకులు, హ్యాండ్ ఆన్ లెర్నింగ్, సృజనాత్మక మద్దతు ద్వారా, అడెల్ఫీ అద్భుతమైన లిబరల్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కార్యక్రమాలను, అలాగే అండర్ గ్రాడ్యుయేట్, గ్రాడ్యుయేట్ స్థాయిలలో వృత్తిపరమైన శిక్షణను అందిస్తుంది. ఆర్ట్స్ అండ్ హ్యూమానిటీస్, స్టెమ్ అండ్ సోషల్ సైన్సెస్, బిజినెస్ అండ్ ఎడ్యుకేషన్ ప్రొఫెషన్స్, హెల్త్ అండ్ వెల్‌నెస్ విభాగాల్లో అడెల్ఫీ రాణిస్తోంది.



యు.ఎస్. న్యూస్ & వరల్డ్ రిపోర్ట్ ద్వారా ఉత్తమ కళాశాలగా గుర్తింపు పొందిన అడెల్ఫీ విశ్వవిద్యాయలం.. మన్‌హట్టన్‌లోని కల్చరల్, ఇంటర్న్‌షిప్ అవకాశాలకు కేవలం 23 మైళ్ల దూరంలోనే ఉంది. ఇక్కడ తన అందమైన గార్డెన్ సిటీ క్యాంపస్‌లో 7,400 మందికిపైగా విద్యార్థులను చేర్చుకుంటుంది. ఇది తన ఆన్‌లైన్ కోర్సులతో పాటు న్యూయార్క్ నగరం, హడ్సన్ వ్యాలీ, సఫోక్ కౌంటీలలో డైనమిక్ లెర్నింగ్ హబ్‌లను కూడా నిర్వహిస్తుంది. అడెల్ఫీ ఇప్పటివరకు 1,19,000 మందికి పైగా గ్రాడ్యుయేట్లను వృత్తిపరంగా రాణించడానికి, వారి సమాజాలు, ప్రపంచంపై సానుకూల ప్రభావాన్ని చూపే నైపుణ్యాలతో సిద్ధం చేసింది. యూనివర్సిటీ హబ్ వ్యవస్థాపకుడు డాక్టర్ అనిల్ పల్లా అడ్మిషన్ల ప్రక్రియపై తన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అమెరికాలోని ప్రతిష్ఠాత్మక సంస్థల్లో చదువుకోవాలనే వారి కలను సాకారం చేయడంలో సుమారు లక్ష మంది విద్యార్థులకు సహాయం చేయడంలో యూనివర్సిటీ హబ్ ట్రాక్ రికార్డును ఆయన హైలైట్ చేశారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, అవసరమైన ప్రమాణాలను పూర్తి చేసిన విద్యార్థులకు 10 రోజుల్లో ఐ20 అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే ఉద్యోగం చేసిన అనుభవం ఉన్న విద్యార్థులకు కూడా ప్రాధాన్యం లభిస్తుంది. యూనివర్సిటీ హబ్ సేవలు పూర్తిగా ఉచితమని, విద్యార్థులు తమ ఆసక్తులు, సామర్థ్యాల ఆధారంగా సరైన కోర్సు, కళాశాలను ఎంచుకోవడానికి సహాయపడతాయని డాక్టర్ అనిల్ పల్లా స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయాన్ని ఎంచుకోవడం దగ్గర నుంచి అమెరికాకు వెళ్లడం, మాస్టర్స్ డిగ్రీ చదవడం, ఉద్యోగం సంపాదించడం, గ్రీన్ కార్డు కోసం దరఖాస్తు చేయడం వరకు... యూనివర్సిటీ హబ్ నిరంతర మద్దతును అందిస్తుంది. ఈ సంస్థ ఉచిత ఐఈఎల్‌టీఎస్ శిక్షణను కూడా అందిస్తుంది, ఇది ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుంది.